www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 5 నవంబర్ 2025
5
అన్నమయ్య



మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను రద్దు చేస్తామని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు. మంగళవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించాలన్న ఉద్దేశంతో ప్రజల భద్రత కోసం అన్నమయ్య జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు, లేదా ఇతర వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని దీని ద్వారా వారి ప్రాణాలకు కాకుండా ఇతరులకూ రక్షణ లేకుండా ఉంటుందని అన్నారు. ఇలా మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన చట్టపరమైన కేసు నమోదు చేయడంతో పాటు వారికి ఉన్న లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్ల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో రోడ్డు భద్రతను కాపాడడానికి పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి
- ప్రణాళిక బద్ధంగా జిల్లా అభివృద్ధి : మండిపల్లి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్‌కు శుభాభివందనాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లో కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా గత డిడిఆర్‌సి సమావేశంలో ముఖ్యమైన అంశాలపై తీసుకున్న నిర్ణయాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు మంత్రులకు, కలెక్టర్, సంయుక్త కలెక్టర్, ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన ఏ విధంగా అందించాలనే దృక్పథంతో అధికారులందరూ పనిచేయాలని చెప్పారు. వారికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. మామిడికాయ పాడవకుండా కోతకు వచ్చేంతవరకు పేపర్ కవర్ల వినియోగాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇంజినీరింగ్ శాఖలైన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, రహదారులు, భవనాల శాఖ, హౌసింగ్ శాఖ, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జల శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖల అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. జిల్లాలో చేపడుతున్న పేదలందరికీ ఇల్లు ఎన్టీఆర్ హౌసింగ్ పథకంపై సంబంధిత జిల్లా అధికారి ఇప్పటివరకు పూర్తయిన ఇళ్ల సంఖ్య, పూర్తి కావాల్సిన ఇళ్లు తదితర అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. ఉపాధి ద్వారా ఫారం పాండ్స్, పశువుల కొట్టాలు, సిసి రోడ్లు తదితర అంశాలను సంబంధిత జిల్లా అధికారి కమిటీ సభ్యులకు వివరించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు జలజీవన్ మిషన్‌పై సంబంధిత జిల్లా అధికారి వివిధ అంశాలను వివరించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉందని ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గత పాలకుల ఒత్తిడి వల్ల ప్రభుత్వ భూముల రికార్డులు తారుమారు చేశారని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాంకేతికతను వినియోగించుకొని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తుపాన్ ఎదుర్కొగలిగామన్నారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆకాంక్షించారు. అనంతరం రవాణా, క్రీడ యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. రెవెన్యూ వ్యవస్థను పటిష్టంగా అమలుపరిస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కలెక్టర్ ప్రతి మండలంలో అధికారులందరూ అర్జీదారుల దగ్గరే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఎస్‌పి ధీరజ్ కునుబల్లి, జెసి ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు హెచ్‌ఎస్ భావన, చల్లా కళ్యాణి, డిఆర్ఒ మధుసూదన్‌రావు, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీనివాస్, రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమ్మర్తి జగన్ మోహన్‌రాజు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జనార్దన్‌రెడ్డి, చిత్రంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేస్తాం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా కొత్త పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులపై ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు, వివిధ రాజకీయ పార్టీలకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026 పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ అంశంపై కొత్త పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, తదితర అంశాలపై అన్ని నియోజకవర్గాల ఇఆం ఒలు, ఎఇఆర్‌ఒలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డిఆర్ఒ మధుసూదనరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, జిల్లాలో 2025 జూన్ 1 నాటికి పురుషుల ఓటర్ల సంఖ్య 7,01,703 మంది, మహిళా ఓటర్ల సంఖ్య 7,28,220 మంది, థర్డ్ జెండర్ 130 మంది మొత్తం 14,30,053 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, మదనపల్లి ప్రస్తుతమున్న పోలింగ్ కేంద్రాల సంఖ్య 1609 ఉండగా ప్రతిపాదిక పోలింగ్ కేంద్రాలు 205 ఉండగా ఇఆర్‌ఒలు, అసెంబ్లీ నియోజకవర్గం స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సంప్రదించి, చర్చించి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు జిల్లాకు పంపించామని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్లు ఉండే విధంగా, రెండు కిలోమీటర్ల లోపు, ఓటింగ్‌లో భవనాలు వీలైనంతవరకు కిందన ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా కొత్తవి, మార్పులు, చేర్పులు జిల్లా స్థాయిలో చేపడుతున్నామన్నారు. మదనపల్లిలో పోలింగ్ కేంద్రాలు 65, రాజంపేట 32, కోడూరు 24,రాయచోటి 32, తంబల్లపల్లి 32, పీలేరు 20 ఇలా ప్రతిపాదనలు పంపామన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి ఇలాంటి ప్రతిపాదన పంపడం మొదటి సారి చూస్తున్నానని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో జెసి ఆదర్శ రాజేంద్రన్, రాజంపేట, మదనపల్లె సబ్ కలెక్టర్లు హెచ్‌ఎస్ భావన, చల్ల కళ్యాణి, రాయచోటి, రాజంపేట, కోడూరు, తంబళ్లపల్లి, మదనపల్లి తహశీల్దార్లు, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రామాంజనేయులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనాథ్

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-మదనపల్లె

నూతన సాంకేతిక రంగాల్లో అవగాహన పెంపు, పరిశోధనలపై దృష్టిపెట్టడం విద్యార్థులు, అధ్యాపకుల ముఖ్య కర్తవ్యమని బెంగళూరు ఎయిర్‌ఫోర్స్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ టి.ఎం.శ్రీనాథ్ అన్నారు. మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీలలో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం మంగళవారం ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రపంచ సాంకేతిక రంగంలో విప్లవాత్మక పరిణామాలకు నాంది పలుకుతోందని తెలిపారు. రోబోటిక్స్, డ్రోన్ సాంకేతికతల్లో ఎఐ వినియోగం రోజురోజుకు పెరుగుతుందని పేర్కొన్నారు. రోబోటిక్స్ రంగంలోపరిశ్రమలలో ఉత్పత్తి, నాణ్యత నియంత్రణ, ఆటోమేషన్ విధానాల్లో ఎఐ ఆధారిత రోబోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మానవ శ్రమ తగ్గించి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని వివరించారు. డ్రోన్ టెక్నాలజీలో, స్మార్ట్ డ్రోన్లు వ్యవసాయం, రక్షణ, విపత్తు నిర్వహణ, ఫొటోగ్రఫీ, రవాణా తదితర రంగాల్లో విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. ఎఐ సాయంతో డ్రోన్లు స్వయంచాలక మార్గ నిర్ధారణ, అవరోధాల గుర్తింపు, గమ్యస్థానానికి సురక్షితంగా చేరడం వంటి పనులు సులభంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. భారతదేశంలో రాబోయే దశాబ్దంలోఎఐ ఆధారిత రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీలు పరిశ్రమల ఉత్పత్తి, వ్యవసాయ అభివృద్ధి, రక్షణ రంగాల రూపురేఖలను మార్చివేస్తాయని నిపుణుల అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు పరిశోధనలు, శిక్షణ, స్టార్టప్‌లకు మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ టి.జి.రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: కూటమి పాలన అనతికాలంలోనే ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుందని, మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేస్తుండడంతో పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ విమర్శించారు. మండలంలోని కొత్తిండ్లులో యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇర్ఫాన్ షేక్ ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకువస్తే, కూటమి ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రయివేటుకు అప్పగిస్తోందని విమర్శించారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా 11వ తేదీ స్థానిక చిత్తూరు బస్టాండ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే ర్యాలీకి తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉదయ్ కుమార్, ఇస్మాయిల్, జింకా చలపతి, గువ్వల నాగరాజురెడ్డి, వెలుగు చంద్ర, భాస్కర్, శారదారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కొత్తపల్లి మహేష్ బాబు, రఫీ, ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రదీప్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-మదనపల్లె

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జె.ప్రదీప్ పిహెచ్‌డి పట్టా పొందినట్లు డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్.నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రదీప్‌ను అభినందించారు. ప్రదీప్ డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్‌లో పవర్ అనలాగ్ ఫ్రంట్ ఎండ్ ఫర్ బయోమెడికల్ అప్లికేషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేశారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ డాక్టర్ తిరుమల రామశ్రీ మార్గదర్శకత్వంలో పూర్తయింది. విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో పాటు పిహెచ్‌డి పట్టాను ప్రదీప్ అందజేసిందన్నారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ, ప్రదీప్ కృషి, నిబద్ధత, పరిశోధన రంగంలో చేసిన విశిష్ట సహకారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ, శోధన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.నాగ సుబ్బరాయుడు, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ వి.వరప్రసాద్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు ప్రదీప్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పనిచేయాలి : చైర్మన్ పట్టాభిరామ్



చైర్మన్ పట్టాభిరామ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్వచ్ఛాంధ్ర నిర్మాణం కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లోని జెసిఎం కమ్యూనిటీ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్యం పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టాభిరామ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా బైపాస్ రోడ్డులోని కంపోస్ట్ యార్డ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యార్డ్‌లో ప్రాజెక్టుల పనితీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వీటి నిర్వహణలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. ఆనంతరం అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ గ్రామాల్లో, వార్డుల నుంచి సేకరించిన చెత్తను కంపోస్ట్ యార్డ్‌కు తరలించేందుకు వీలుగా ఎలక్ట్రిక్ వాహనాలను అందిస్తామని ప్రకటించారు. 25 నుంచి 30 కిలోమీటర్ల దూరం నుండి చెత్తను సేకరించే విధంగా కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రజల్లో ప్రభుత్వంపైన సదాభిప్రాయం కలుగుతుందన్నారు. ప్రతి పంచాయతీలోనూ కంపోస్ట్ యార్డులను సద్వినియోగం చేసుకొని సంపద సృష్టికి శ్రీకారం చుట్టాలన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పారిశుధ్యం బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పారిశుధ్య విభాగం పరిశుభ్రతను ప్రాధాన్యతగా తీసుకొని బాధ్యతగా సేవలు అందించాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పారిశుధ్య విభాగాన్ని అధ్వాన్నంగా మార్చడంతో రాష్ట్రం చెత్త మయంగా మారిందని విమర్శించారు. అనంతరం పట్టాభిరామ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అనంతపురం ఆర్‌డి కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిఇ శ్రావణి, మెప్మా సిఎంఎం మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

చైర్మన్‌కు సచివాలయ ఉద్యోగుల వినతి

మదనపల్లె : గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, వార్డ్ సచివాలయం ఎంప్లాయీస్ సమాఖ్య ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థలో 6 సంవత్సరాలు సేవ పూర్తి చేసిన ఉద్యోగులకు స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానళ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఉద్యోగి బాధ్యతలకు అనుగుణంగా స్పష్టమైన జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు తమ సేవల ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నప్పటికీ, తగిన గుర్తింపు, ప్రయోజనాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగ సంఘ నాయకులు అభిషేక్, వినోద్ కుమార్, జనార్దన్, హరి, ఆనంద్, రమణ పాల్గొన్నారు.

ఎవరికీ పట్టని జిజిహెచ్ అభివృద్ధి

- బస్సులు లేక రోగుల పాట్లు
- వర్షపు, మురుగునీటి గుంతల మధ్య సూపర్ స్పెషాలిటీ
- ట్రామాకేర్ లేక ప్రమాద బాధితుల ప్రాణాలు గాల్లోకి
- నర్సింగ్ సేవలు, నిధుల కొరత
- నేడు జిల్లా సర్వజన ఆస్పత్రి అభివృద్ధి సమావేశం



జిల్లా సర్వజన ఆస్పత్రి అభివృద్ధి ఎవరికీ పట్టడం లేదు. ఆర్నెళ్ల కిందటి నుంచి జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకత్వాలకు జిల్లా సర్వజనాస్పత్రి అభివృద్ధి నిమిత్తం సమావేశమైన దాఖలాలు లేకపోవడమే తార్కాణం. జిజిహెచ్ ఆవరణంలోని జిజిహెచ్, జిఎంసి, సూపర్, మెంటల్, కేన్సర్ విభాగాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తే...ఆర్‌టిసి బస్సు సేవల దగ్గర నుంచి పెయిడ్ రూములు, సులభ్ కాంప్లెక్స్‌లు, క్వార్టర్ల ఆధునికీకరణ, వైట్‌వాష్, అంతర్గత రహదారులు, విద్యుత్ దీపాల సదుపాయాలు, డిపార్టుమెంట్ల వారీగా ఆధునిక యంత్రాలు ఏర్పాటు, సూపర్ స్పెషాలిటీ, మెంటల్ క్యాన్సర్ కేర్ విభాగాలకు వైద్యనిపుణులు, నర్సింగ్‌సేవల కొరత, నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. తెల్ల కాగితాల దగ్గర నుంచి ప్రపంచ మానసిక, కేన్సర్ వంటి వారోత్సవాల నిర్వహణ ఖర్చుల వరకు జిఎంసి, జిజిహెచ్ విభాగాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి దాపురించిన వైనంపై కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

2006లో జిజిహెచ్ ఏర్పాటు చేసినప్పుడు ఆర్‌టిసి రాకపోకలు సాగించేది. అనంతరం కార్పొరేట్ కంపెనీల సహాయంతో రెండు మినీ వ్యానులు ఉచితంగా రాకపోకలు సాగించేవి. మూడేళ్ల అనంతరం వ్యాన్లు మరమ్మతులకు గురవడంతో ఉచిత రవాణా నిలిచిపోయింది. ఫలితంగా కడప నగర శివారులో ఉండే జిజిహెచ్ ఆస్పత్రికి రావడానికి ఆటోల ద్వారా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ప్రతి రోజూ జిజిహెచ్ ఆస్పత్రికి కడప, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి సుమారు 1200 నుంచి 1600 మంది రోగులు వస్తున్నారు. సూపర్‌స్పెషాలిటీ 150 మంది రోగులు, మెంటల్ 65 మంది మంది రోగులు, కేన్సర్ కేర్ విభాగానికి 40 మంది రోగులు వెరసి మొత్తం 1,860 మంది రాకపోకలు సాగిస్తున్నారు. వీరికి అదనంగా కుటుంబీకులు అదనం. ఇంతటి స్థాయిలో రాకపోకలు సాగిస్తున్న రోగులకు ఆర్‌టిసి, ఉచిత సేవలు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. పెయిడ్ రూముల సమస్య తెరపైకి వచ్చింది. మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులోని నిందితులకు పెయిడ్ రూముల కేటాయింపు వ్యవహారం హాట్‌టాఫిక్‌గా మారిన సంగతి తెలిసిందే.

వాష్ రూములకు వర్రీనే

జిజిహెచ్ రోగులు వాష్ రూములకు వెళ్లడానికి జంకుతున్న పరిస్థితి కనిపిస్తోంది. జిజిహెచ్ పరిసర ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్స్‌లు లేకపోవడంతో బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన, ఉమ్మి వేయడం వంటి పరిస్థితులు నెలకొనడం పరిపాటిగా మారింది. జిజిహెచ్, జిఎంసి కళాశాల పరిధిలోని 70 క్వార్టర్ల ఆధునికీకరణ చర్చనీయాంశంగా మారింది. సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్, మెంటల్ నూతన విభాగాల తరహాలో పాతబడిన జిజిహెచ్, జిఎంసి భవనాలకు రంగులు వేయడంలో మీనమేషాలు లెక్కించడం విమర్శలకు దారితీస్తో ంది.

నర్సింగ్ సేవల కొరతలో సూపర్

జిజిహెచ్, సూపర్‌స్పెషాలిటీ, మెంటల్, కేన్సర్‌కేర్ విభాగాలకు వైద్యుల కొరత, నర్సింగ్ సేవల కొతరను ఎదుర్కొంటున్నాయి. సూపర్ స్పెషాలిటీ స్టాఫ్‌నర్స్‌లు, నర్సుల కొరతను ఎదుర్కొంటోంది. సూపర్‌స్పెషాలిటీ విభాగం నిర్వహణాపరమైన ఇబ్బందులను సైతం అధిగమించడానికి నిరుపయోగంగా మారిన స్వీపర్లను బదిలీ చేయడంలో జిఎంసి మీనమేషాలు లెక్కిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. గత సర్కారు హయాంలో సమకూరిన ఆధునిక యంత్రాలు ఏర్పాటు, ఆపరేటింగ్ సమస్యలు ముప్పిరిగొనడం ఆందోళన కలిగిస్తోంది.

ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుపై చర్చించేనా!

నంద్యాల జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి తిరుపతి జిల్లా సరిహద్దు ప్రాంతాల వరకు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు అధునిక వైద్య చికిత్స అందించడానికి తీవ్రఇబ్బందులు ఎదుర్కొనడం తెలిసిందే. ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన పలువురు తిరుపతి స్విమ్స్, ఇతర ఆస్పత్రులకు చేరుకునేలోపు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. ప్రాణాపాయ పరిస్థితులను అధిగ మించడానికి జిజిహెచ్‌లో ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే వాదన పెద్దఎత్తున వినిపిస్తోంది. రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి జిల్లాకు చెందిన వారు కావడంతో జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకత్వం స్పందించి ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

ఉపాధ్యాయ ఖాళీలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని ఎస్‌ఆర్ కళ్యాణమండపం వెనుక ఉన్న ఎపి రెసిడెన్సి పాఠశాల (బాలికల) గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోధించడానికి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని ప్రిన్సిపల్ యస్. ఆయిషాభాను ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గణితం, ఫిజికల్ సైన్స్, పిఇటి సబ్జెక్టులు బోధించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. వివరాలకు 87126 25055లో సంప్రదించాలన్నారు.

10న ఐటిఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

ప్రజాశక్తి-రాజంపేట

ఈ నెల 10వ తేదీన రాజంపేట ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ జిల్లా కన్వీనర్ రామమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటిఐ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీసిటీ, కడప, బెంగళూరుకు చెందిన పరిశ్రమల అధికారులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని, ఆర్టీసీ, రైల్వే అధికారులు పాల్గొని అభ్యర్థులకు సూచనలు ఇస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు apprenticeship india. gov.in అనే పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అనంతరం పదవ తేదీన నిర్వహించే అప్రెంటిషిప్ మేళాకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రాజంపేట ప్రభుత్వ ఐటిఐలో హాజరుకావాలని తెలిపారు.



నిందితులను తంబళ్లపల్లె కోర్టుకు తీసుకెళుతున్న ఎక్సైజ్ పోలీసులు

కల్తీ మద్యం కేసులో ఇద్దరు అరెస్టు

- కోర్టులో హాజరు పరిచిన ఎక్సైజ్ పోలీసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్/తంబళపల్లె

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో గోవాకు చెందిన ఇద్దరిని ములకలచెరువు ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. గోవాలో పనిచేస్తున్న శిబు(45) జనేష్(50)లను రెండు రోజుల క్రితం మదనపల్లె ఎక్సైజ్ పోలీసుస్టేషన్ తీసుకొచ్చి జిల్లా ఎక్సైజ్ ఎఇఎస్ జోగేంద్ర విచారించారు. విచారణలో నిందితుల ప్రమేయంపై పూర్తి వివరాలను సేకరించారు. కల్తీ మద్యం తయారీకి స్పిరిట్‌ను సరఫరా చేసినట్లు నేరం అంగీకరించడంతో ఇద్దరిని అరెస్టు చేసి తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచారు. జడ్జి వారికి రిమాండ్ విధించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు పెద్దపీట

ప్రజాశక్తి - రాయచోటి

రాబోయే రోజులలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్దపీట వేయనున్నామని రవాణా, క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.మయ మంగళవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్‌లో నియోజకవర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాంప్రసాద్‌రెడ్డితోపాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని బలోపేతం చేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యకర్తల కోసం పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట ఇన్‌ఛార్జి జగన్మోహరాజు, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు, బోనమల ఖాదరలి, అర్చన విద్యాసంస్థల అధినేత మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి లెఫ్టినెంట్ ర్యాంక్ హోదా

ప్రజాశక్తి - రాయచోటి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ బి.కిరణ్ కుమార్‌కు 30వ ఆంధ్రా బెటాలియన్ కడప కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్.సూర్య నారాయణమూర్తి ఎన్‌సిసి లెఫ్టినెంట్ ర్యాంక్ హోదాను కల్పించారు. మూడేళ్లుగా కేర్ టేకర్ ఆఫీసర్‌గా ఎన్‌సిసి విద్యార్థులకు సేవలందిస్తూ డైరెక్ట్ కమిషన్ పొందినందుకు గానూ ఆయనకు ఈ హోదా లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకుడిని విద్యార్థులు, తోటి అధ్యాపకులు అభినందించారు.



లెఫ్టినెంట్ హోదా పొందిన కిరణ్‌కుమార్


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బోరెడ్డిగారి పల్లి గ్రామంలో మంగళవారం మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. సమస్యలుంటే నా దృష్టికి తెస్తే సత్వరమే పరిష్కరిస్తానని అక్కడికి వచ్చిన ప్రజలకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీఉకోవాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా మంత్రిని నాయకులు, కార్యకర్తలు దుశ్శాలువాతో సన్మానించారు.

జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్‌కు ఎంపికలు

ప్రజాశక్తి-రామాపురం

ఈనెల7న జిల్లాస్థాయిలో నిర్వహించే స్కిల్ కాంపిటీషన్‌కు పాఠ శాల స్థాయిలో విద్యార్థులను ఎంపిక నిర్వహించినట్లు కెజిబివి ప్రిన్సిపల్ పుష్ప లత పేర్కొన్నారు. మండలంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 9,10 ఇంటర్‌లో వృత్తి విద్య కోర్సుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ అభ్యసిస్తున్న బాలికలను జిల్లా స్థాయిలో నిర్వ హించే స్కిల్ కాంపిటీషన్‌లో పాల్గొనే విద్యార్థులను ఎంఇఒ రామ కృష్ణుడు సమక్షంలో ఒకేషనల్ ట్రైనర్ హిమబిందు ఎంపిక చేశారు. ఎంపికైన బాలికలు జిల్లా స్థాయిలో జరిగే స్కిల్ కాంపిటీషన్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇలాంటి పోటీలలో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు చేపల చెరువులకు బహిరంగ వేలం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చేపల ఫలసాయానికై ఈనెల గురువారం రెడ్డివారిపల్లి పంచాయతీలోని ఐదు చెరువులకు బహిరంగ వేలం పాటను సర్పంచ్ నూతనకాల్వ రెడ్డమ్మ నరేంద్రరెడ్డి అధ్యక్షతన ఎంపిడిఒ రమేష్ బాబు, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెడ్డివారిపల్లి పంచాయతీలోని 5 చెరువులు ఇటీవల కురిసిన వర్షాలకు నిండడంతో చేపల ఫలసాయానికై బహిరంగ వేలంపాటను రెడ్డివారిపల్లి సచివాలయం వద్ద ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా ప్రభుత్వం నిర్ణయించిన డిపాజిట్ రుసుము కట్టి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. డిపాజిట్ దారులు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరా దని పేర్కొన్నారు. వేలం ముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తాన్ని పాటదారుడు చెల్లించి తగిన రసీదు పొందాలన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాజంపేట అభివృద్ధికి సహకరించండి :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట

రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జిల్లా టిడిపి ఇన్‌చార్జి మంత్రి బిసి జనార్దన్‌రెడ్డిని రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు కోరారు. మంగళవారం రాయచోటిలోని కలెక్టరేట్‌లో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లాఅభివృద్ధి సమీక్ష సమా వేశంలో చమర్తి జగన్మోహన్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, పార్లమెంట్ కేంద్రం అయినా అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందన్నారు.మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, సహకరిస్తే ప్రజలకు మంచి జరుగుతుందని కోరారు. మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

వైద్య కళాశాలల ప్రయివేటీకరణను అడ్డుకుంటాం :'చింతల'

ప్రజాశక్తి- కలకడ

ప్రజల సహకారంతో మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. వైద్యశాలలను ప్రైవేటుపరం చేస్తున్న ప్రభుత్వంపై వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఎనుకొండ పాలెం, బాలయ్యగారిపల్లి, నడిమిచర్ల తదితర పంచాయతీలలో సంతకాల సేకరణ చేపట్టి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైద్యశాలల ప్రయివేటీకరణ ద్వారా నిరుపేద ప్రజలు నష్టపోవడం జరుగు తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనల రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయ మని విమర్శించారు. వైద్య కళావాలల ప్రయివేట్ పరంతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను బయట పెట్టడానికే కోటి సంతకాల కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, ఎంపిటిసి ఈశ్వర్‌నాయుడు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు మస్తాన్ అహ్మద్, కరీముల్లాబాష, కుమా ర్‌నాయుడు, మోహన్ రాజానాయుడు, హాలీం బాష, నాగమోహన్‌రెడ్డి, రవికుమార్, లక్ష్మన్న, నాయకులు పాల్గొన్నారు.


సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

ప్రజలకు అందుబాటులో లేకపోతే ఎలా?

సచివాలయంలో ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ
ఒక్క ఉద్యోగితో సేవలు ఎలా అంటూ ఆగ్రహం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి గ్రామ సచివాలయాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని, ఉద్యోగులు ప్రజలకు అం దుబాటులో లేకుంటే ఎలా అని ఎంపిడిఒ రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నిమ్మనపల్లె-2 సచివాలయంలో ఉద్యోగులు అందుబాటులో లేక ప్రజలకు ఇబ్బందులు కలుగుతుండడంతో, ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్న ఎంపిడిఒ డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు ఉదయం 10.30 గంటలకు తప్పనిసరిగా హాజరు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి మెరుగైన సేవలను వారికి అందించాలన్నారు. క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లే ఉద్యోగులు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలను పొందు పరచాలన్నారు. సచివాలయంలో సాయంత్రం గంటల వరకు సిబ్బంది అం దుబాటులో ఉండాలన్నారు. నిమ్మనపల్లె-2 సచివాలయంలో సుమారు ఏడు గురు ఉద్యోగులు ఉండగా వారిలో పంచాయతీ కార్యదర్శి సెలవులపై ఉండ డం, మహిళా సంరక్షణ కార్యదర్శి (మహిళా పోలీస్) ఇటీవల బదిలీలలో ఇక్కడ రిపోర్ట్ చేసి, మదనపల్లిలో విధులు నిర్వహిస్తుండడం, విఆర్ఒ సచివా లయంలో సమయం కేటాయించకుండా తహశీల్దార్ కార్యాలయానికి పరిమితి అవుతుండడం, పశుసంవర్ధకశాఖ సిబ్బంది నిమ్మనపల్లితో పాటు కొండ


సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ

య్యగారిపల్లెలో అదనపు బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యవ సాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులకు వెళ్తున్నారని, ఇక విలేజ్ సర్వే యర్లు ఇతర గ్రామాలలో సర్వే పనుల్లో ఉన్నారన్నారు. దీనితో నిమ్మనపల్లి-2 సచివాలయంలో కేవలం సంక్షేమ సహాయకులు, ఇంజినీరింగ్ సహాయకులు మాత్రమే అందుబాటులో ఉండాల్సి ఉందన్నారు. ఇక్కడ ప్రజలకు సేవలు అం దించడంలో ఆలస్యమవుతుందని తెలిపారు. ఇక్కడికి కేటాయించిన మహిళా సంరక్షణ కార్యదర్శి(మహిళాపోలీస్)ఇక్కడే విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. విఆర్ఒ కూడా సచివాలయంలో కనీసం రెండు గంటలైనా అందు బాటులో ఉండాలన్నారు. సిబ్బంది అందుబాటులో లేకపోతే ప్రజలకు సేవలు ఎలా అందిస్తారని మండిపడ్డారు. సిబ్బంది కొరతతో ప్రజలకు ఎదురవుతున్న సమ స్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన విద్యార్థులు


మదనపల్లి:గెలుపొందిన విద్యార్థులకు మెమోంటో అందజేస్తున్న డాక్టర్ ఎన్.సేతు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవ ర్చుకోవాలని, సృజనాత్మక శక్తి పెంపుందించుకోవడానికి జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపకరిస్తుందని విజయభారతి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విజ యభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వ హించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు హరినాథ్ శర్మ మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు 8, 9, 10 తరగతుల వారికి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతోందన్నారు. 23వ చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ఇప్పటికే స్కూల్ స్థాయి పరిధిలో 4వేల మంది విద్యార్థులు రాయగా అందులో 39 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తీర్ణత సాధించిన 39 మంది విద్యార్థులకు మండల స్థాయి పరీక్షను మంగళవారం నిర్వహించామన్నారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు రాయచోటిలో జిల్లా స్థాయి పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి పరీక్షకు హాజరైన విద్యార్థు లందరికి సర్టిఫికెట్, మెడల్ బహూకరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్య క్షులు ఎన్.చంద్ర, పట్టణ కన్వీనర్ జీవీప్రసాద్, విజయభారతి ప్రిన్సిపల్ నిశ్చలసేతు, ఉపాధ్యాయులు రెడ్డెప్పరెడ్డి, రవి, పార్వతి, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా జడ్‌పి హైస్కూల్(తెలుగు) విద్యార్థులు నిలిచారని సైన్స్ ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్, కల్పన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచటానికి చెకుముకి నైపుణ్యత పరీక్షలను జనవి జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహి స్తోందని వివరించారు. హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని ఎపి ఆదర్శ పాఠశాల, నిమ్మనపల్లి, రెడ్డివారిపల్లి, బాలినాయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో చెకుముకి పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలలో మొదటి స్థానంలో జడ్‌పి హైస్కూల్ (తెలుగు) విద్యార్థులు జి.కీర్తి, ఏ.చైతన్య, బి.ఇందిరా నిలవగా, రెండవ స్థానంలో జడ్‌పి హైస్కూల్ (తెలుగు) విద్యార్థులు ఎస్.సానియా, జి.ఉదయ్ చరణ్, బి.రోహిత నిలిచారన్నారు. ప్రిన్సిపల్ అమృత ప్రియదర్శని, హెచ్‌ఎంలు అంజాద్ అలీఖాన్, రమేష్, భవాని శైలజ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు, ఇతర పోటీ పరీక్షలలోను, క్రీడారంగంలోనూ ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, ట్రోఫీలను సైన్స్ ఉపాధ్యాయులు ప్రదానం చేశారు. మొదటి రెండు స్థానాలలో నిలిచిన విద్యార్థులు త్వరలో రాయచోటిలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటా రని తెలిపారు. **పుల్లంపేట:** బిపి శేషయ్య సంస్కృత ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రత్యుష హైస్కూల్ విద్యార్థులు జి.విశాల్ (10వ తరగతి), బి.బాసిమా (9వ తరగతి), జి.లోహితాక్షి(8వ తరగతి) విద్యార్థుల బృందం ప్రథమ స్థానం స్థానం సాధించారు. ప్రథమ స్థానం పొందిన బృందానికి నిర్వాహకులు సర్టిఫికెట్, షీల్డ్, మెడల్స్ ను బహూ కరించారు. అప్రథమ స్థానం పొందిన విద్యార్థులను ప్రత్యూష హైస్కూల్ పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ కాసల భానుప్రసాద్, హెడ్మాస్టర్ గంజి సుబ్బ నరసింహులు, ప్రిన్సిపల్ టివి.రాజశేఖర్, ఇన్‌ఛార్జిలు రవీంద్ర బాబు, నూకల రాధా ఉపా ధ్యాయులు,యూస్ ఎ రెహమాన్, బి కృష్ణ, ఆర్ వాసుదేవరాజు, ఎం.సురేష్, ప్రసన్న, విద్యార్థులను అభినందించారు. **నందలూరు :** మండలం లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సాయిహేమశ్రీ, జాహ్నవి, మంజుల మొదటి స్థానం, నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దినేష్, వెంకటలక్ష్మి, వాగ్దేవి ద్వితీయ స్థానం, లేబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులు వెంకట సంధ్య, అలేఖ్య, కార్తీకరెడ్డి తృతీయ స్థానంలో విజయం సాధించారు. దీంతో ఆయా పాఠశాల విద్యార్థులను అభినం దించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మెమెం టోలు, మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు శామ్యూల్, కిరణ్ బాబు, కృపానందం, షఫీ, జంగం శెట్టి చంద్ర, పాల్గొ న్నారు. **కలకడ:** చెకుముకి టాలెంట్ పరీక్షలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ గోవిందు తెలిపారు.మండలంలోని బాటవా రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్కుమిక్కి టాలెంట్ పరీక్షలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు కలగనకు చెందిన శిశిర ప్రియదర్శిని హకీస్ నిహారిక మండలంలో ప్రథమ స్థానంలో నిలిచి నట్లు తెలిపారు. ప్రథమ స్థాన ంలో నిలి చిన విద్యా ర్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.


కలకడ : మెమోంటో, ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు


రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

35వ బాలుర, బాలికల సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ రాష్ట్ర స్థాయి ఆలిండియా కబడ్డీ పోటీలకు ఆర్.రాచపల్లి విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు సివి.సత్యనారాయణ తెలిపారు. మండలంలోని కాకతీయ స్కూల్ లో ఎకెఎఫ్ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం.హరినాథ్. కార్యదర్శి పొట్టిపాటి అరుణ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన వి.కోమలప్రియ, వి.శ్రావ్య, పద్మతేజ, ధరణి ప్రియ, శివదర్శిని, కీర్తన, శృతిహాసని, హాసిని రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపి కయ్యారని తెలిపారు. 7న జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎం పికైన విద్యా ర్థులను ప్రధానో పాధ్యాయులు, వ్యాయామ ఉపా ధ్యాయులు చేపూరి శివశంకర్ ఉపా ధ్యాయులు అభినందించారు.

కలికిరి : మదనపల్లె జడ్‌పి హైస్కూల్‌లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో కలికిరి పట్టణం ఇందిరమ్మ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని హాసిని అద్భుత ప్రతిభ కనబరచి అందరి ప్రశంస లు అందుకుంది. జూనియర్ గర్ల్స్ విభాగంలో జరిగిన 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో హాసిని మొదటి స్థానం సాధిం చగా, లాంగ్ జంప్ పోటీలో రెండవ స్థానం సాధించింది. ఈ విజ యాలతో ఆమె రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై పాఠశాలకు గౌరవం తెచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్‌రెడ్డి మాట్లా డుతూ హాసిని క్రీడా రంగంలో చూపిన ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆమెను రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం చేయడానికి మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. విజేతల విజయానికి కృషి చేసిన పీడీ రెడ్డి మోహన్‌ెండ్డిని ఆయన అభినం దించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా హాసిని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

'ఆదిత్య'లో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి -బి.కొత్తకోట : పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కళాశాలలో ఫ్రెషర్స్‌డే నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. ఈ ఏడాది సైతం నూతన విద్యార్థులకు గొప్పగా స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్‌డేని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరిప్రసాద్, అబ్బా టివి ఫౌండర్, సిఐ గోపాల్ రెడ్డి, బి.వి.రమణ చారి రిటైర్డ్ బిటి కాలేజ్ ప్రొఫెసర్, మదనపల్లి పద్మనాభరెడ్డి, సాయిచైతన్య స్రవంతి చారి టబుల్ ట్రస్ట్ హాజరవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో హరిప్రసాద్, బివి. రమణ చారి రిటైర్డ్ బిటి కాలేజ్ ప్రొ ఫెసర్, మద నపల్లి పద్మనాభరెడ్డి, సాయి చైతన్య స్రవంతి చారి టబుల్ ట్రస్ట్ పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అన్ని రంగాలలో మహిళలు నైపుణ్యాన్ని పెంపొం దించుకుని సమా జం గుర్తించే విధంగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు రుకియాబేగం పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లి పర్యటనలో భాగంగా స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ రుకియా బేగంను మర్యాద పూర్వకంగా కలిశారు. పోర్డ్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమ వివరాలను ఆమెకు వివరించారు. అనంతరం బాల్య వివాహాలు నిర్మూ లిద్దామనే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సమగ్ర అవగాహన కార్యక్రమాలతో అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన సాధ్యమని పేర్కొన్నారు. మహిళలకు ఈ సమాజంలో ఏ సమస్యలు వచ్చిన అందరూ కలిసికట్టుగా పని చేసి వాటి తీవ్రతను తగ్గించి, అధి గమించే ప్రయత్నం చేయాలని కోరారు. చదువుకోవడం ద్వారానే మహిళల్లో నైపుణ్యం పెంపొందిం చుకోవడం సాధ్యమని తెలిపారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న రుకియాబేగం


ఉచిత పశువైద్య శిబిరంలో పాల్గొన్న అధికారులు,రైతులు

పశు గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్స

ప్రజాశక్తి -రైల్వేకోడూరు

మండలంలోని కెఆర్ కంద్రిగ గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ వారు సంయుక్తంగా ఉచితంగా గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించినట్లు పశు వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో 253 పశువులకు చూడి పరీక్షలు, సాధారణ చికిత్సలు, నట్టల నివారణ మందులు తాపడం, పిడుదుల మందులను పిచికారీ చేసినట్లు తెలిపారు. కె ఆర్ కంద్రిగ, ఎస్సార్ కాలనీ అమ్మిశెట్టిపల్లి, చియ్యవరం కమ్మపల్లి, నడింపల్లి, వెంకటరెడ్డిపల్లి, 55మంది వరకు రైతులు లబ్ధి పొందారని తెలిపారు. దాదాపు 20 వేల రూపాయలు దాకా పోషక మందులను పంపిణీ చేసినట్లు చెప్పారు.. వైద్య శిబిరంలో రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ విజయభాస్కర్‌రావు, రైల్వేకోడూరు సహాయ సంచాలకులు డాక్టర్ సురేష్‌రాజు, కడప పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ శివరామిరెడ్డి, డాక్టర్ దుర్గానాగమ్మ, డాక్టర్ జగన్నాథ్‌రెడ్డి, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ నాగ శిరీష, డాక్టర్ సృజన, శ్రీ శ్రీనివాస రాజు, మద్దిన గిరిబాబు, మండల పశుసంవర్ధక సహాయకులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో పశుగణాభివృద్ధి గణనీయంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-రామాపురం

రైతులు ఎరువుల వాడకంలో యాజమాన్య పద్ధతులను అధిక దిగు బడి సాధించవచ్చని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొ న్నారు. మండలంలోని కల్ప నాయునిచెరువు, గోపగుడిపల్లి గ్రామాలలో మంగళ వారం మండల వ్యవసాయ అధికారిని నాగమణి ఆధ్వర్యంలో పోలంబడి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాటామంతి కలిపి ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ పంట దిగుబడుల గురించి చర్చించారు. పంటలు సాగు చేసిన రసాయనిక ఎరువుల వాడకం, యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యూరియా లాంటి రసాయనిగా ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకోవాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద తప్పక ఇ-క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఇఒ కవిత, రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఉన్నత ఆశయంతో చదవాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదివి మంచి ఫలితాలతో ఉన్నత స్థాయికి చేరాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సుజాత తెలిపారు. మంగళవారం గోపి దిన్నె హైస్కూల్‌ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి మంచి మార్కులతో పాసవ్వాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యను పరిశీలించారు. 9, 10వ తరగ తుల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిఎం ఎస్‌కెపి లలిత, హెచ్‌ఎం దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీకి సంబంధం లేని వ్యక్తికి నామినేటెడ్ పదవా?

ప్రజాశక్తి-రాజంపేట :పార్టీకి సంబంధం లేని వ్యక్తికి నామినేటెడ్ పదవి ఎలా ఇస్తారని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోనేటి హరివెం కటరమణ మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఒంటిమిట్ట సహకార సంఘం చైర్మన్ పదవి కూటమిలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించ బడిందన్నారు.జనసేన పార్టీలోనే రాజంపేట పార్లమెంటు నాయకుడని చెప్పుకునే వ్యక్తి జనసేన పార్టీ శ్రేణులతో చర్చించకుండా పార్టీ సభ్యత్వం కూడా లేని వ్యక్తికి చైర్మన్ పదవిని ఎలా కట్ట పెడతారని ప్రశ్నించారు. జనసేన పార్టీకి కేటాయించిన నామినేటెడ్ పదవిని ఏ ప్రలోభాలతో మరొక పార్టీ వ్యక్తికి కట్టబెట్టారో తెలపాలన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అసంబద్ధమైన నిర్ణయాల వలన పార్టీకి నష్టం వాటిల్లుతుందన్నారు. వారికి ఏమాత్రం విలువలు ఉన్నా పదవికి రాజీనామా చేసి ఎక్కడ నుండి వచ్చారో అక్కడికే వెళ్లిపోవాలని సూచించారు.

ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి : పణాళిక బద్ధంగా చదివి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని జడ్‌పి ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.అపర్ణాదేవి పేర్కొ న్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ వారు 10వ తరగతి ఉర్దూ విద్యార్థుల కోసం మంజూరు చేసిన ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, అందుకు సరైన ప్రణాళికలు రూపొందిం చుకొని ముందుకు సాగితే తాము ఎంచుకున్న లక్ష్యాలని సులభంగా చేరుకోవచ్చునన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ ఎస్.షాబీనా, ఉపాధ్యాయులు పి.ముంతాజ్ బేగం, ఎస్.గుల్జార్ అహ్మద్, ఎస్.ఇర్షాద్ అలీ, జి.నయాజ్ ఖాన్, ఎస్.మసూద్, టి.నాదిర్షా వలి, ఐ.ఖాదర్ వలి, నీలవేణి, ఎస్.నౌషాద్ పాల్గొన్నారు


టిడిపి నాయకులతో పోలి సుబ్బారెడ్డి

కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దేవలంపల్లిలో నిర్వహించే టిడిపి కార్యకర్తల సమా వేశాన్ని జయప్రదం చేయాలని మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు పోలి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవలంపల్లిలో జరుగు కార్య కర్తల సమావేశంలో పందిళ్లపల్లి, కుర్నూతల, కస్తూరిరాజుగారిపల్లి గ్రామ పంచాయతీలో వైసిపి నుంచి దాదాపు 250 కుటుంబాలు టిడిపిలో చేరనున్నాయని తెలిపారు. గత 27 సంవత్సరాలు ఒకే పార్టీ ఒకే కుటుంబం కష్టపడ్డామని తగిన గుర్తింపు కానీ గౌరవం కానీ దక్కలేదని తెలుసుకొని నెల రోజుల క్రితం విజయవాడలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు. సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు ఉమాపతిరెడ్డి లక్కిరెడ్డిపల్లి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, టిడిపి మైనార్టీ నాయకులు ఆరిపుల్లా, బిసి నాయకులు భాస్కర్, మాజీ ఎంపిటిసి రాజేం దర్‌రెడ్డి, సదుల్లా ముక్తార్‌అహ్మద్, సుధాకర్, సుబ్బారెడ్డి, అజంతుల్లా పాల్గొన్నారు.

మద్యం సేవించి యువకుడు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని నీరుగట్టువారిపల్లిలో దినకర్ వైన్స్‌లో మద్యం సేవిస్తూ ఓ యువకుడు మృత్యువాత పడటం మంగళవారం సాయంత్రం తీవ్ర కలకలం రేపింది. సుమారు 30 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని యువకుడు నీరుగట్టువారిపల్లిలోని దినకర్ వైన్స్ లో ఏర్పాటు చేసిన పర్మిట్ రూంకు వెళ్లాడు. అక్కడే మద్యం కొనుగోలు చేసి సేవిస్తూ అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ఆస్పత్రి మార్చరీకి తరలించారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.